కథ


**క**మలకు  మున్సిపాలిటి మంచినీళ్లకోసం నాలుగ్గంటలకే అలారం పెట్టుకుని లేవడం అలవాటు. ఇప్పుడైతే అలారంకూడా లేకుండా మెలకువ వచ్చేస్తోంది. రోజూలాగే ఆరోజు గంట కొట్టినట్లు అవసరం లేకపోయినా మెలకువ వచ్చింది.

అక్కడ లేచిపోయి చేయగలగిందేమీ లేదు గనక అట్లాగే చుక్కలు చూస్తూ పడుకుంది. 'చూస్తూ చూస్తూ ఉండగానే తన తరంలోనే ఎంతమార్పు...ఊరు ఊరులాగా లేదు; మనుషులు మనుషుల్లాగానూ లేరు...' అనుకుంది.

'ఈ పాటికి ఊరు మేల్కొన్న శబ్దం ఎట్లా ఉండేది?! కోడి కూతతో లేచి...మసక మసక చీకట్లోనే నీళ్లకోసం బావి గిలకల కిర్రుకిర్రు శబ్దాలు; గుమికీ గుమికీ మంటూ సంకటికోసం జొన్నలు తొక్కేవాళ్ల రోకటి మోతలు; బరబరా గీరుకుంటూ పొలాలకు పోయే అరకలు; బరుకు బరుకు మంటూ వాకిళ్లు ఊడ్చే చీపుళ్ల సవ్వడి; మసక మసక చీకట్లో వింత ధ్వనులతో ఊరు ఎట్లా వుండేది...' జ్ఞాపకాలు నెమరు వేసుకోసాగింది కమల.

తెల్లవారేటప్పటికే అన్నీ పనులూ అయిపోయి, పొలాలు పోవడానికి ఆడా మగా సిద్ధమయ్యేవారు. తూర్పున మబ్బులు ఎర్రబారాయంటే 'పొద్దెక్కిపోయింది...పొద్దెక్కిపోయిందం'టూ ఎంత గుబగుబ లాడిపోయేవారు. కరకర పొద్దు పొడిచేటప్పటికి అరకలు చేలో ఉండాల్సిందే. ఎండజామున ఎద్దులు సొంగ కారుస్తాయని బారెడు పొద్దు ఎక్కేటప్పటికి సగం చేను దున్నేవాళ్లు.

అట్లాంటి ఎల్లూరు ఏమైందిప్పుడు?



# పందేలాట

## నల్లూరి రుక్మిణి

తీర్చుకుంటారు. పైగా రేపు పిల్లనిచ్చేవాడు ఏం చేస్తాడూ ఇవ్వక?"

"అదేంటి, వాడెవడో ఇస్తాడని మనం అప్పులు చేసుకు కూర్చుంటామా? నువ్వట్లా ఆలోచిస్తా వనుకోలేదు మామయ్యా."

"పోనీలేవే...కట్నాలమాట అటుంచు. వీళ్లు ఇంత చదివీ...చదవడం అయిపోయాక ఇక్కడే ఉంటారంటావా? చిన్నోడికి ఈ రెండేళ్లాగితే... చదువు పూర్తయితే ఏ అమెరికానో పోకుండా వుంటాడా? అన్నారవు వాళ్ల పిల్లాడు, ముప్పలనేని వాళ్ల పిల్లలిద్దరూ అదేదో దేశాలు పోయారంట. ఇంజనీర్లకు ఇప్పుడు బాగా గిరాకీ ఉందంటగా! అక్కడికి వాళ్ల పిల్లలు నెల తిరిగేసరికి లక్షలు పంపుతున్నారట...లక్షలు. ఈ ఏడాదిన్నరగా వాళ్లు ఊళ్లో ఎక్కడెక్కడి పొలాలు కొనే పనిలోనే ఉన్నారు, కమలా!

"పిల్లలకోసం వాళ్లు ఎంత ఖర్చుపెట్టారూ? ముప్పలనేని వాళ్లయితే... వెనకటి పొలాలు కూడా అమ్మేశారు చదువుల కోసం. సరైన ఇల్లు కూడా లేదు. అట్లాంటిది ఇప్పుడు వాళ్లపని ఎట్లా ఉందంటావు? ఒకడేమో అదేదో ఆయిల్ దేశమంట. ఇంకొకడు అమెరికా. వాళ్లు ఎంత పొలం అమ్మారో అంతకు రెట్టింపు పొలం కొంటామని పట్టుదలగా ఉన్నా రిప్పుడు. ఇప్పుడు ఊళ్లో వాళ్లను పట్టను పగ్గా లున్నాయంటావా? ఎవరు అమ్ముతామన్నా ఎగబడి కొనే పనిలోనే ఉన్నారు.

"అయినా పుట్టిన దగ్గరనుండి మనం ఒకరికి తలొగ్గడమే కదా? మనకేం పూర్వీకులు కూడబెట్టి పోయారా! ఈ చిండా పొలంలో కష్టపడి మిగిల్చి మనం బాముకునే దేంది? సంపాదించి కూడబెట్టి మొనగా డనిపించుకో గలమా? అట్లా అనిపించుకున్నవా డెవడు? అందుకే పిల్లల్ని ఎంత కష్టమైనా...అప్పైనా చదివించాలనేదే నా పట్టుదల. పోతేపోనీ పొలం. వాళ్లు పైకొస్తే అదే చాలు. ఆ మాత్రం నన్ను చూడరా తరవాత!"

తన మామ పట్టుదలతో ఊరిలో భేషనిపించుకోవాలన్న దుగ్ధను చూసి మరింకేం మాట్లాడలేకపోయింది.

ఇదంతా ఎంతదూరం పోయింది. ఒకర్ని చూసి ఒకరు, తాహతుకి మించి ఖర్చులు. శీను ఏమయ్యాడో?!

సన్నగా పీలగా గాలికి పడిపోయేట్లుండే మేనల్లుడు కళ్లల్లో మెదిలాడు.

"ఏమిటో, అత్తా, మా నాన్నకు చెప్పలేకుండా ఉన్నాను. ఆయన్ను చూస్తే ఏమీ అనబుద్ధి కాదు. కానీ నాకు చదువంటే విసుగేసి పోయింది. అయిదేళ్లనుండి చదివిందే చదివి విరక్తి వచ్చింది. ఏమి పల్లెటూళ్లో, ఏమో! మీ పనే హాయనిపిస్తుంది. పక్కవాడి గురించి పట్టించుకోవాల్సిన అవసరమే లేదు. మాకు అలా కాదు...పౌరుషాలూ, పంతాలూ, ఘరానాలు, అర్థంలేని ఈ అభిజాత్యాలతో నలిగిపోవాల్సి వస్తోంది."

మేనల్లుడు దీనంగా మాట్లాడటం కమల కళ్లలో కదిలింది. మనుషుల్లో ఉండే కించెత్తు బుద్ధి పసివాళ్ల నెలా బలి తీసుకుంటున్నాయి. ఈ పరుగు పందేల డబ్బు ప్రపంచంలో బాల్యం ఏమైపోతుంది. పెద్దల యావ తీర్చుకోవడానికి పిల్లలమీద ఎంత హింసను రుద్దుతున్నారు.



"ఇక నేను మళ్లీ లాంగ్‌టర్మ్ చదవలేను, నాన్నా. వచ్చింది చాలు. ఆ అగ్రికల్చర్ బి.యస్‌సి.కైనా ఉద్యోగం వస్తుంది. దానిలోనే చేరతాను. నువ్వు బాధపడి, నన్నూ బాధ పెట్టబోకు, నాన్నా!"

"సరే. నీ ఇష్టంరా, శీనూ, నా ఊహ తెలిసేటప్పటికే మా అయ్య పోయి బతకడమే కష్టమై, జీతానికో నాతానికో ఉండి గడుపుకున్న వాళ్లం. అలాంటి మాకు చదివించేవాళ్లు లేక, చదువుకోనూ లేక ఎట్లా ఎద్దు ముద్దై పొడుచుకుంటున్నామో చూస్తున్నావుగా? ఏదో నోరు పెట్టుకుని బతకడమే గానీ, ఈ ఊళ్లో మమ్మల్ని లెక్క వేసుకునేది ఎవరూ? నిన్న బొడ్డురాయి కాడ కూచుని 'మీ వాడి సీటు ఏమైందిరా' అంటూ, 'ఇక మీ వాడికి రాదురా సీటు...వాడి కెపాసిటి అంతన్నమాట' అని నలుగురిలో అంటుంటే నా తల తీసేసి నట్లయింది. దానికోసమైనా చదువుతా వనుకున్నాను.

"నీ కళ్లతో చూస్తున్నావుగా! కొడుకులు పంపే అమెరికా డబ్బు రాబట్టేగా...ఆ ముప్పల నేని వాళ్లను అందలం ఎక్కిస్తున్నారు. నిన్న మొన్నటిదాకా వాళ్ల మాటంటే ఊరిలో లెక్కేలేదు. ఇప్పుడో...ప్రత్యేకంగా పిలిచి పంచాయితీల్లో కూర్చోబెట్టుకుని తీర్పులడుగు తున్నారు. వాళ్ల మాటకోసం కాసుకుని కూర్చుంటున్నారు. డబ్బురా, శీను, డబ్బు... అది ఉంటే అందరూ పెద్దమనుషులూ... తెలివికల వాళ్లూనూ!

"నేనేదో నా కొడుకులు చదివి, నాకు భుజకీర్తులు తెస్తారని ఆశ పడ్డాను. తాహతులేని దానికి ఆశ పడటం తప్పే...పోనీ అవన్నీ ఎందుకూ తలరాత మించింది లేదు...కానివ్వు నీ ఇష్టప్రకారమే."

తండ్రి మాటలతో శ్రీను మూడోసారి లాంగ్‌టర్మ్ కోసం ఇంకా మంచి కాలేజీ అంటూ ఈసారి బెజవాడలో చేరాడు. ఆ ఏడాది మెడిసన్‌లో సీటు వచ్చింది చివరకి.



"ఒకడు ఇంజనీరు...ఒకడు డాక్టరు. నీ కేమయ్యా బంగారంలాంటి పిల్లలు...పట్టుదలగా చదివించావుగా. ఇంకేంటి నాలుగేళ్లు ఓపిక పడితే నిన్ను తట్టేవాడు లేడు." పొగడ్తలతో కడుపు నింపేశారు వెంకట్రావుని.

కానీ ఆ సంతోషం ఎంతోకాలం నిలవలేక పోయింది. అనుకోని సంఘటనలు అయన కల లన్నిటినీ సమూలంగా మార్చివేశాయి.

పిల్లలు ఆశించినట్లు చదువుతున్నారన్న తృప్తి ఒకవైపు, పెరిగిపోయిన అప్పులు మరోవైపు ఆయన్ని ఒత్తిడికి గురిచేశాయి. అంత చిన్న పల్లెలో లక్షల అప్పు పుట్టడం అసాధ్యం. ఇంకా అప్పు అంటే ఎట్లా అని సందేహ పడసాగాడు.

దీనికితోడు గోరు చుట్టుమీద రోకటి పోటన్నట్టు'...అమెరికాలో ఇంజనీర్లను ఉద్యోగాలనుండి తీసివేస్తున్నారంటూ పేపర్లూ, టివీలు గోల పెట్టడం ఆయనకు కడుపులో ఆందోళన పట్టుకుంది. టెర్రరిస్టులు అమెరికామీద బాంబులు వేసిం దగ్గరనుండి

## క్రికెట్టే ఫస్ట్ లవ్!

ఆ మధ్య మాచ్ ఫిక్సింగ్ వ్యవహారంలో ఇరుక్కుని క్రికెట్‌కు దూరమైన అజయ్ జడేజా బాలీవుడ్‌లోకి చేరాడు మెల్లిగా. అప్పట్లోనే మాధురీదీక్షిత్ సరసన హీరోగా చేస్తాడని వినిపించింది. మాధురితో ఫోటోలు దిగి సినీపత్రికల ముఖచిత్రాల్లో చోటు చేసుకున్నాడు అజయ్. అటు పైన మాధురి పెళ్లాడేసి అమెరికాలో సెటిలైంది. ఇహనిప్పుడు అజ్జూ భయ్యా 'కశిశ్ , పల్ పల్ దిల్ కే సాథ్' అనే రెండు చిత్రాల్లో చేస్తున్నాడు. "సినిమా హీరో అవుతావా? అనడిగితే కాదనే తెలివితక్కువ వాడెవడూ వుండడని నా ఉద్దేశం" అనే అజ్జూ, "సినిమాల్లో చేస్తున్నా నా ఫస్ట్ లవ్ మాత్రం క్రికెట్టే!" అనీ అంటున్నాడు. రంగుల ప్రపంచం మాయే అది! మహామహా వాళ్లనే దాసోహమనిపించింది, అజయ్ అనగా ఎంత?

ఎస్.



వీసాలకు ఇబ్బంది పెడుతున్నారని, ఇప్పుడు అమెరికా వెళ్లడం కష్టమనుకుంటున్నారని విన్నాడు. తమ ఊళ్లో పిల్లవాడి కెవడికో ఉద్యోగం పోయిందన్న విషయం గుసగుసలాడుకోవడమూ తెలిసింది.

ఈ అవకాశమూ లేకపోతే...ఇంకా అప్పులాక్కురావడం కష్టమైపోతుం దనుకున్నాడు. శీను చదువు ఇంకా ఐదేళ్లకు కాని కాదు. చిన్నవాడికి ఇంజనీరింగు మూడో ఏడు అయిపోయింది. మెల్లిగా చిన్నవాడికి పెళ్లి చేస్తే, కట్నం వస్తే అప్పులనుండి కొంతవరకు బయటపడవచ్చున్న ఆలోచన మనసులో కొచ్చింది.

తండ్రి ఆలోచనలు పసికట్టి చిన్న కొడుకు-"నాకు ఇప్పుడే పెళ్లేంటి? ఉద్యోగంలో సెటిల్ అయ్యేదాకా చేసుకోను. చదువు పూర్తి కాకుండానే పెళ్లేంటి?"

"మరి మీ చదువులకు ఇంకా పెట్టుబడి చదివించడానికి మీ తాతేమన్నా ముల్లె ఇచ్చిపోయాడా? ఊరినిండా అప్పులు పెట్టుకుని... ప్రేమించాడంట...మా కందరికీ చేతకాక."

"అప్పులో అప్పులో అంటావు...నిన్ను అప్పులు చేసి చదివించమని నే నేమన్నా అడిగానా? నీ అప్పులకోసం నేను ఇష్టపడిన పిల్లను చేసుకో పద్దంటావా? అయినా నాకేం ఖర్చు పెట్టావు. రెండేళ్ల ఇంటర్‌కేగా... నా కేమన్నా మూడేసి నాలుగేసిసార్లు లాంగ్‌టర్మ్‌లు పెట్టించారా?"

ఆ రాత్రి తండ్రీ, తమ్ముడుల మధ్య అప్పులమీద ఘర్షణ శీనును కలిచివేసింది. "ఏమిటి, నాన్నా, ఈ గొడవంతానూ. నా మూలంగానే కదా...వాడు ఇష్టపడ్డ అమ్మాయిని చేసుకోవ ద్దంటున్నావు. ఈ అప్పులు, వడ్డీలు ఎన్నేళ్లకు తీరేను? మన ఆస్తి అంతా అమ్మినా అప్పులకు చాలదు. చెప్తే విన్నావా? వాడు ఇంజనీరై...అమెరికా ఛాన్సు వచ్చి...డాలర్లు పంపుతాడనే ఆశ...మంచిది కాదు

**పోటీ అంటే అదే!**

బాలీవుడ్ నిర్మాత ఫిరోజ్ నడియాడ్‌వాలా కొంత కాలం క్రితం ఓ చిత్రం తలపెట్టాడు 'పోలీస్ ఫోర్స్' అనే పేరుతో. హీరోహీరోయిన్లుగా బిగ్ బీ అమితాభ్‌బచ్చన్‌నూ, 'మాచిస్ గర్ల్' టబ్బూనూ తీసుకున్నాడు. అటుపైన కారణాంతరాల వల్ల దాని పేరు 'ఆన్'గా మార్చి మళ్లీ ప్రారంభించాడు. ఇప్పుడు హీరోహీరోయిన్లు కూడా మారారు-శత్రుఘ్నుసిన్హా, రవీనాటండన్. కానీ బిగ్ బీని రాజ్‌కుమార్ సంతోషి తన సరికొత్త చిత్రం 'ఖాకీ'లో తీసుకున్నాడు. ఇప్పుడీ రెండు చిత్రాలూ పోటాపోటీగా వస్తున్నాయి. అభిమానులకు కనువిందో, హడావుడో చూడాలి.

ఎన్.



పెట్టాలంటే నా దగ్గరేముందీ... ఊళ్లోమాత్రం ఎంతని అప్పు తేగలం. శక్తికి మించి అప్పులున్నాయి. పెద్దాడి చదువుమాత్రం ఇప్పట్లో తెమలదు. నువ్వన్నా చేసుకుంటే... కొంతలో కొంత ఊపిరి పోసుకుంటా."

తండ్రి దగ్గర దాయడం మంచిది కాదని, ఆయ న్నింకా ఊహల్లో ఉంచడం సరైంది కాదని, "నా పెళ్లిమీద ఆశలు పెట్టుకోకు, నాన్నా, నేను నా క్లాసులో అమ్మాయిని చేసుకోవా లనుకుంటున్నాను."

ఈ వార్త వెంకట్రావు నెత్తిన పిడుగుపడినట్లయింది. 'ఇంటి పరిస్థితులు తెలిసీకూడా నువ్వు ప్రేమించావా? పోనీ వాళ్లేమైనా ఇవ్వగల స్థితిలో వున్నారా అదైనా కనుక్కో...వాళ్లిచ్చినా ఫరవాలేదు.'

"వాళ్లు ఏమీ ఇవ్వలేరు, నాన్నా, ఆ అమ్మాయి స్కాలర్‌షిప్పుతో చదువుకుంటోంది."

ఈ మాటలతో ఆయనకు కోపం నషాళాని కెక్కింది. "ఏం...అంత మొనగాడి వైపోయావా పెద్దవాళ్లను కాదనడానికి? ఇన్నేళ్లు నాన్నా...పరిస్థితు లెలా మారతాయో ఎవరు చెప్పగలం...అన్నీ మన చేతుల్లోనే వుంటాయా?

"నా చదువు ఇప్పట్లో అయ్యేనా? ఇంకా నాలుగేళ్లు చదవాలి. అయినా వట్టి యం.బి.బి.యస్.కి ఏం విలువ ఉంది! పి.జి. చెయ్యాలి. లేదంటే డబ్బున్న మామగారినైనా వెదుక్కోవాలి. ఏమిటో, నాన్నా, ఇదంతా?!" ఎవర్ని ఏమీ అనలేక బాధతో తనలో తాను గొణుక్కున్నట్టుగా మాట్లాడాడు.

***

అదే చివరసారి శీను మాట్లాడటం. రెండురోజుల తర్వాత కాలేజీకి వెళ్తున్నానని ఊరినుండి బయలుదేరిన శీను...పదీ పదిహేను రోజుల తర్వాత కాలేజీకి వెళ్లలేదని తెలిసింది. అప్పుడు హడావిడిగా దేశమంతా తిరిగినా కనబడలేదు. ఏడాదిగా ఎక్కడున్నాడో, ఏమయ్యాడో తెలియనేలేదు.

కన్నకొడుకు ఏమయ్యాడో దిక్కుతోచక, ఆశలన్నీ నేలపాలు కాగా లోలోపల కుంగిపోయి బతుకుతున్న మేనమామపట్ల కమల హృదయం ద్రవించింది. ఊరంతటికి తన కుటుంబాన్ని గొప్పగా నిలపాలన్న తాపత్రయంతో తన స్థితిని అంచనా వేసుకోలేక ప్రపంచ వైఖరి వెంట తానూ పరిగెత్తాడు; కాళ్లు విరగ్గొట్టుకున్నట్టయ్యాడు. ఎండమావులని తెలుసుకోలేని అజ్ఞానం...

చదువుకుని... ప్రపంచాన్ని చూస్తున్న ఉద్యోగస్తులే ఇలా వున్నారు. ఇక పల్లెటూరు, చదువు లేదు...పైగా పల్లెల తాలూకా డాంబికాలు...అన్నీ కలిపి చివరి కాయన్ను ఈ స్థితికి తెచ్చాయి. కమల మనసు పెరపెరలాడింది.

"శీను ఏమయ్యాడో... ఎక్కడున్నాడో నన్నది మేమన్నా మర్చిపోతున్నాం కానీ! నువ్వు ఇక్కడికొచ్చిన ప్రతిసారీ ఈ విషయం తలచుకుని ఎందుకు బాధపడతావు, కమలా!" సాలోచనగా కూతుర్ని చూస్తూ రాఘవమ్మ అడిగింది.

" మేమందరం రోజూ కలిసి వుండటంవల్ల మాకు రోజువారి విషయంగా మారిపోయింది. పైగా ఒకటి తరవాత ఒకటి ఏవో సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. ఇది పాతబడింది కనుక కొత్తదానివెంట పోతాం. కానీ నువ్వో?! నీ ప్రేమా, నీకు సంబంధించిన వ్యక్తీ మామయ్యే...అందుకే ఊరి కొచ్చినప్పుడల్లా, వాడిని చూసినప్పుడల్లా...కొత్తగా అంతా గుర్తు చేసుకుని బాధపడుతున్నావు.

"కాలమే అన్ని గాయాలనూ మాన్పుతుంది, కమలా. మనకు ఎదురైందాన్ని తట్టుకుని నిలబడడమే మనం చెయ్యగలిగింది. రేపటిరోజు ఏమిటన్నది ఆలోచించుకోవడమే."

"ను వ్వన్నది నిజమే నమ్మా. కానీ మనుషులమధ్య ఉండాల్సిన సహజమైన సంబంధాలు... ఈ అసహజమైన విలువల కోసం ఎంతలా ధ్వంసం చేసుకుంటున్నామో నన్నదే నా విచారం...ఆ రేపటిరోజు కూడా ఇదే విలువలతో ఇంతే బతికితే అర్థమేముందమ్మా!"

"జరిగిన సంఘటనలో మనం ఏదీ నేర్చుకోకపోతే, దాన్నుండి మన మేమన్నా తెలుసుకోకపోతే అవి అట్లానే జరుగుతుంటాయి కదమ్మా. నా బాధ దాని గురించే...డాక్టరు, ఇంజనీర్లై అమెరికా పోయి డాలర్లు పండించడం, దానిమీద మనం గాలిమేడలు కట్టుకోవడం... చివరికిలా జీవితాన్ని చేజార్చుకోవడం..." ■